# కనువిప్పు

"ఏవండీ అటు చూడ డీ, ఆ బోటులో వున్నతను మీ ండు కృష్ణమూర్తిలా లేడూ?''

నేను తలతిప్పి లావణ్య చు ంచిన వైపు చూశాను.

''కృష్ణమూర్తిలా వుండడం ఏ టీ వాడు కృష్ణమూర్తే''


''మరి ఆయన పక్కనున్న అ ్మాయి ఎవరు? ఆయన భార్యలా లేదే?''

వాళ్ళు కూర్చొని వున్న బోటు మా బో ుకు కనుచూపు మేర లోనే వుండడం వల్ల వాళ్ళు మాకు స్పష్టం నే కనబడుతు న్నారు.

''కప్రసూ ఆవిడ ఖచ్చితంగా వాడి భా కాదు!''

''కయితే మరెవరండీ అలా మీద మీద పడిపోతోంది?''

''ఏమో మరి నాకేం తెలుసు? ఇప్పుడు వాళ్ళను డిస్టర్బ్ చేయడం మంచిది కాదు, రేపు ఉదయం జాగింగ్‌లో కనిపించి నప్పుడు అడుగుతాన్లే'' అన్నాను.



అయితే అలా నేను అడిగితే, అది ఎన్ని అనర్థాలకు దారితీ స్తుందో నేనా క్షణంలో ఊహిం చలేదు!

ఎం.డి. యస్దాగ

★★★

''హాయ్ రాము! గుడ్ మార్నింగ్'' అం ా పలకరించాడు కృష్ణమూర్తి.

''గుడ్ మార్నింగ్'' ముక్తసరిగా జవాబి జాగింగ్ చేయడంలో నిమగ్నమ య్యాను నేను.

''ఏమిట్రా ఉదయాన్నే ఇంత డల్‌గా వు ్నవు? ఎనీ ప్రాబ్లెమ్?'' చనువుగా అడిగాడు.

''నేను మామూలుగానే వున్నాను. నువ్వే తి హుషారుగా వున్నావు. అందు కని నేను నీ కంటికి డల్‌గా కనిపిస్తున్నాను

''అరే! భలే కనిపెట్టేశావే. రాత్రి నేను జీ తంలో మరచిపోలేని మధురాను భూతిని పొందాను. అందుకే ఇంత ఆనం ంగా వున్నాను''

''ఎవరా అమ్మాయి?'' ఈ ప్రశ్నను వా ఊహించలేదేమో వులిక్కిప డ్డాడు.

''నీకెలా తెలిసిం ా? హోటల్‌లో చూశావా?'' ఆశ్చర్యంగా ి ాగాడు.

''లేదు, ోట్ షికారు చేస్తున్నప్పుడు చూశాను ఇంతకీ ఎవరా అమ్మాయి?''

''మా ఆఫీసులో ఈమధ్యే చేరింది. ఇక్కడి సరుకు కాదులే, కేరళది. నా గురించి నీకు తెలియం దేముంది? ట్రై చేశాను పడిపో యింది... ఎంజాయ్''

''ఇంట్లో లక్షణమైన భార్యను పెట్టుకుని ఇదేం పాడు పన్రా... తప్పు కదూ!''

''ఏంట్రోయ్, రామారావు అని పేరుపెట్టుకున్నంత మాత్రాన నిజంగా ఆ శ్రీరామచంద్రునిలా ఫీలైపోతున్నావా?''

''నువ్వు ఏమయినా అనుకో, నీ పద్ధతి మాత్రం నాకు నచ్చలేదు''

''పరస్త్రీ ముఖమే ఎరగనట్టు అంత బిల్డప్ వద్దమ్మా''

''బిల్డప్ ఇవ్వాల్సిన అవసరం నాకేంట్రా? నేను ఏకపత్నీవ్రతుడ్ని''


''నాకు మాత్రం బహుమంది భార్యలున్నారా ఏమిటి? కాకపోతే అప్పుడ ప్పుడూ వచ్చే ఇలాంటి గోల్డెన్ ఛాన్సెస్‌ను మిస్ చేసుకోను. నువ్వు మాత్రం ఏం తక్కువా? పెళ్ళాన్ని పక్కనే పెట్టుకుని పై పోర్షన్‌లో వున్న ఆంటీకి లైన్ వేయడం లేదూ?''

''నేనా! బుద్ధుండే మాట్లాడుతున్నావా? ఆమె గురించి ఆ విధంగా మాట్లాడావా బాగుండదు. అసలు ఆమె గురించి నీకేం తెలుసనీ?'' కోపంగా అడిగాను.

''అంతా తెలుసురా, పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతూ తనను ఎవ్వరూ చూడడం లేదనుకుంటుం దట. అలాగున్నాయ్ నీ మాటలు'' వ్యంగ్యంగా అన్నాడు.

''ఒరేయ్! దొంగ కంటికి అందరూ దొంగల్లాగే కనిపిస్తా రంట, అందరూ నీలాగే వుంటారనుకో వద్దు''

''దొరకనంత వరకూ అందరూ దొరలేనమ్మా, నిన్న నువ్వు నన్ను బోట్‌క్లబ్‌లో చూసినట్టే నేను కూడా మిమ్మల్ని ఎక్కడో ఒక దగ్గర చూస్తే, అప్పుడు చెబుతాను నీ పని''-



అంటూ ఆగి వాడు తన బైక్ స్టార్ట్ చేసుకుని వెళ్లిపోయాడు. నేను మాత్రం పచ్చికలో కూలబడ్డాను.

ఏమిటి వీడు నాకూ సుమిత్రకూ లింకు పెడుతున్నాడు?

సుమిత్ర!

పాలలో కడిగిన ముత్యంలా స్వచ్ఛంగా, మంచులో తడిసిన గులాబి మొగ్గలా కోమ లంగా, హంసతూలికా తల్పంపై మాత్రమే నిదు రించే రాకుమారిలా వుంటుందామె.

కానీ ఆమె తలరాతను మాత్రం ఆ బ్రహ్మ సరిగ్గా రాయలేదు. ఆమె మొగుడు వ్యసనప రుడు. అతని హింసలు భరించలేక విడాకులు తీసుకుందామె. అయిదేళ్ళ బాబున్నాడామెకు. ఆరు నెలల క్రితం మా పైపోర్షన్‌లో అద్దెకు దిగింది.

నా భార్య లావణ్య కొంచెం

A అడ ్ట్స్ ఓన్లీ కథ!

కలుపుగోలు మనిషి కావడం వల్ల ఆమెతో ...టనే పరిచయం చేసుకుంది.
ఆమె కూడా మాతో బాగానే కలిసిపోయిం... పిల్లలు లేని మాకు ఆమె
కొడుకు సూరి అంటే విపరీతమైన ప్రేమ. ...డు కూడా మాతో చనువు
పెంచుకుని ఎక్కువసేపు మా ఇంట్లోనే వు...ుంటాడు.
ఒకరోజు అర్ధరాత్రి సూరికి విపరీతంగా ...రం.
సుమిత్ర ఆందోళనతో మా తలుపుతట్టి...
విషయం తెలుసుకుని హాస్పిటల్‌కు తీసు... ట్రీట్‌మెంట్ ఇప్పించాము. ఆ
రాత్రి ఆమెతోపాటు మేము కూడా మేలుక... వున్నాము. దేవుడి దయవల్ల
ఉదయానికంతా సూరి కోలుకున్నాడు.
అప్పటి నుంచి ఆమె మాతో యింకా స్నే...ం పెంచుకుంది. ఏదో ప్రైవేటు
కంపెనీలో జాబ్ చేస్తుందామె.
పొద్దుట వంట పూర్తిచేసి తనకూ సూరి... క్యారేజీలు కట్టు
కుని వాడ్ని స్కూల్లో దింపి తను ఆఫీసుకు ...ళ్లిపో
తుంది. ఆమె కంటే ముందే స్కూల్ రిక్షా... వచ్చేసే
సూరి వాళ్ళ అమ్మ వచ్చేవరకూ మా ఇంట్లోనే వుంటాడు. వాడంటే లావణ్యకు చాలా ఇష్టం.

అలా వాళ్ళు మా ఇంట్లో మనుషుల్లా కలిసిపోయారు.

నిజం చెప్పాలంటే ఆమె లావణ్య కంటే చాలా అందంగా వుంటుంది. లావణ్య కూడా అంత అందంగా వుంటే ఎంత బాగుండేది, అని నేనప్పుడప్పుడు అనుకుంటుంటాను తప్ప, ఆమె గురించి తప్పుగా ఎప్పుడూ ఆలోచించి ఎరగను. ఇష్ట...మ కృష్ణమూర్తి తన మాటలతో నాలో చిలిపి వూహలు రేపాడు. ఎంతైనా నేనూ మగాడ్నే కదా!

★★★

జాగింగ్ ముగించుకుని ఇంటికి వచ్చేటప్పటికి ఇంట్లో లావణ్య లేదు.

నేను వచ్చిన అలికిడికి సుమిత్ర క్రిందకు వచ్చింది. అప్పుడే స్నానం చేసిందేమో కురులింకా ఆరలేదు. పొడవైన ఆమె కురుల అంచుల్లో నిలిచిన నీటి బిందువులు ముచ్చటగా వున్నాయి. చిలకపచ్చరంగు నేత చీర కట్టుకొని వుంది. ఈరోజు ఎందుకో ఆమె నా కంటికి ప్రత్యేకంగా కనిపిస్తోంది.

''లావణ్య గుడికి వెళ్లింది. మీరొస్తే ఫ్లాస్కులో పాలున్నాయి త్రాగమంది'' తీయని స్వరంతో అంది.



ఎందుకో ఈరోజు ఆమెతో సూటిగా మాట్లాడలేకపోతున్నాను.

నేను మౌనంగా వుండడం చూసి ఆమె అంది-

''మీరు కూర్చోండి నేను తీసుకుని వస్తాను'' అంటూ కిచెన్లోకి వెళ్లింది.

నేను మౌనంగా కూర్చున్నాను.

పాలు తెచ్చిచ్చింది. అది అందివ్వడంలో ఆమె చేయి నా చేతికి తగిలి గమ్మత్తైయిన అనుభూతి కలిగింది.

''ఈరోజు మహాలక్ష్మి మందిరంలో ప్రత్యేక పూజలు వున్నాయని పక్కింటి వనజాక్షిగారు లావణ్యను పిలుచుకెళ్ళారు. వచ్చేటప్పటికి ఆలస్యం అవుతుందేమో, మీరు స్నానం చేయండి, నేను టిఫిన్ తీసుకువస్తాను'' అంటూ వెళ్ళిపోయింది.

ఆమె వెళుతూంటే అలాగే చూస్తుండిపోయాను. ఇన్ని రోజుల నుంచి గమనించలేదు. కానీ ఆమె నడక కూడా చాలా అందంగా వుంది! తల విదిల్చాను. ఏమౌతోంది ఈరోజు నాకు?

★★★

స్నానం పూర్తిచేసి తల తుడుచుకుంటూ వరండాలోకి వచ్చాను. ఇంతలో సుమిత్ర పిలుపు వినిపించి పైకి చూశాను.

అంతే, ఇక అక్కడి నుంచి నేను చూపు త్రిప్పుకోలేకపోయాను. బాల్కనీ గోడకు గుండెలను ఆన్చి ముందుకు వంగి క్రిందకు చూస్తోందామె. అలా వంగడంలో పైట కొంచెం పక్కకు తప్పుకుని రవికలోని నిండుదనం పైకి వుబికి కవ్విస్తోంది.

నా గొంతులో తడారిపోయింది. అద్భుతమైన ఆ దివ్య సౌందర్యం చూస్తూ నన్ను నేను మరచిపోయాను.

''పైన నీళ్ళు రావడం లేదు. కొద్దిగా మోటరు వేయండి ప్లీజ్'' అని ఆమె అనడంతో అతికష్టం మీద తేరుకుని మోటరు వేయడానికి మెట్లు క్రిందకు వెళ్ళాను.

మరో అయిదు నిమిషాల తరువాత జీడిపప్పు ఉప్మా, అల్లం చట్నీ తెచ్చి వడ్డించింది.

## మిచేలీ సొగసులు

**అంబికా పిళ్లై మేకప్‌లో రోహిత్ బల్ చేసిన డ్రెస్ డిజైన్‌లో ఒదిగిపోతున్న ఈ అమ్మాయి మరెవరో కాదండీ! మిచేలీ! ఈమె మేకప్‌కే రోజులో సగం టైం పడుతుందట. అందమైన పెద్ద కొప్పు, దానికి లేసుల డిజైన్, అదే డిజైన్‌లో వున్న స్కర్ట్, సగం ఓపెన్‌గా వున్న టాప్‌తో అందాలను ఆరబోస్తున్న ఈ సుందరిని అభినందించి తీరాల్సిందే!**

**-విశ్రుత**

''సుమిత్రగారు మీరు చాలా తప్పుచేశారు'' ఉప్మా తింటూ అన్నాను నేను.

''నేనేం చేశానండీ? ఉప్మా బాగోలేదా?'' నిరాశగా అడిగింది.

''ఇంత రుచికరమైన టిఫిన్ తినడం నా జీవితంలో ఇదే మొదటిసారి. రుచి చూపించారుగా ఇక వదలను. రోజూ తినిపించాల్సిందే. రుచి చూపించడమే మీరు చేసిన తప్పు'' అల్లరిగా అన్నాను.

ఆ మాటకు పెద్దగా నవ్విందామె. ముత్యాలు రాలినట్టు మనోహరంగా వుందామె నవ్వు. అమితాశ్చర్యమనిపించింది నాకు.

ఆమె ప్రతి కదలికలోనూ ఏదో ఆకర్షణ నన్ను వివశుడ్ని చేస్తోంది.

అప్పుడే లావణ్య వచ్చింది. ఆమెను చూసి ఇబ్బందిగా కదిలాను నేను.

''థాంక్యూ అక్కా, ఇంకా టిఫిన్ రెడీ చేయలేదని ఈయన అరుస్తారేమో నని భయపడ్తూ వచ్చాను. నన్ను బ్రతికించావు'' సుమిత్రతో అంది లావణ్య.

''దానిదేముందిలే, మీరు నా మీద చూపిస్తున్న అభిమానం ముందు ఇది ఏపాటిదీ'' అంటూ సుమిత్ర అక్కడ్నించి వెళ్ళిపోయింది.

లావణ్య వచ్చి నా పక్కన కూర్చుంటూ అంది ''హమ్మయ్య ఇక నాకు భయంలేదు. ఒక రెండు రోజులు మా పుట్టింటికి వెళ్ళాలంటే మీకు తిండికి ఇబ్బంది కదా అని వూరుకునేదాన్ని. ఇప్పుడు సుమిత్రక్క వుందిగా నేను వెళ్ళ వచ్చు కదూ?''

''అదేం కుదరదు, నాకు నీ చేతివంట తప్ప మరెవ్వరు చేసినా సహించదు'' అలవోకగా అబద్ధం చెప్పాను.

లావణ్య చెప్పినట్టు నిజంగా ఆమె రెండు కాదు, నాలుగు రోజులు వాళ్ళ పుట్టింటికి వెళితే బాగుండును అనిపిస్తోంది నాకు.

★★★

ఈమధ్య నా మనసు దేనిమీదా లగ్నం కావటం లేదు. ప్రతి క్షణం సుమిత్ర ఆలోచనలు నాలో అలజడులు సృష్టిస్తున్నాయి. నాకేం అవుతుందో అర్థం కావడం లేదు. మునుపటిలా లావణ్యతో కూడా సంతోషంగా వుండలేకపోతు న్నాను. ఈ విషయాన్నే లావణ్య ప్రశ్నించింది కూడా. ఏవో ఆఫీసు గొడవ లంటూ తప్పించుకున్నాను నేను.

ఈ నాలుగు రోజుల నుంచీ బాగా ఆలోచించాను. విశ్లేషించాను. నిజాయితీగా నా మనసును ప్రశ్నించుకున్నాను.

సందేహం లేదు. నా దేహం, మనస్సూ ఆమెను కోరుకుంటున్నాయి. అది మంచా, చెడా అనే ఆలోచన అనవసరమనిపించింది. నేను అడగాలే కానీ సుమిత్ర సంతోషంగా సరేనంటుందని నాకు గట్టి నమ్మకం వుంది. అయితే మా కలయికకు అడ్డుగా ఇద్దరున్నారు- సూరి, లావణ్య.

లావణ్య వాళ్ళ పుట్టింటికి వెళ్ళి చాలా రోజులు అవుతోంది. ఇప్పుడు ఆమెను వెళ్ళమంటే ఎగిరి గంతేసి మరీ వెళుతుంది. ఇకపోతే సూరి, వాడు పెద్ద సమస్య కాబోడు.

ఇలా ఆలోచన రాగానే సంతోషంతో నా మనసు మయూరంలా నృత్యం చేయసాగింది.

★★★

నేను ఇంటికి వెళ్ళేటప్పటికి సుమిత్ర మా ఇంట్లోనే వుంది. ఆమెను చూసి ఆశ్చర్యపోయాను నేను. ఎందుకంటే ఆమె ఏడుస్తోంది! లావణ్య ఆమెను ఓదార్చుతోంది.

''ఏమైంది?'' లావణ్యని అడిగాను.

''రండి సమయానికొచ్చారు. అక్కను వాళ్ళ ఆఫీసులో పని చేసే ఎవరో రాస్కెల్ అల్లరి పెడుతున్నాడట. అది ఆ పశువులకు మామూలే కదా అని అక్క యిన్ని రోజులూ వూరుకుందిట. కానీ ఈరోజు వాడు మరీ బరితెగించి రాత్రికి అక్కను ఏదో హోటల్‌కు రమ్మన్నాడట. లేకుంటే రేపు ఆఫీసుకు రాలేవంటూ బెదిరించాడట. అక్క భయపడి పోయి తన వూరికి వెళ్లిపోతానంటోంది'' చెప్పింది లావణ్య.

నేను బిక్కచచ్చి సుమిత్రవైపు చూశాను.

''రామారావుగారు! నేను నా భర్తను ఎందుకు వదిలేశానో తెలుసా? వాడు స్త్రీలోలుడు. పురుషుడంటే మీలా వుండాలి. ఆ రాముడి పేరు పెట్టుకున్న మీరు, అచ్చం ఆ శ్రీరామచంద్రుని వలే మసలుకుంటున్నారు. మీలాంటి మంచి భర్తను పొందిన లావణ్య అదృష్టవంతురాలు. నాకా అదృష్టం లేకపోయింది. అలాగని మనసు చంపుకుని ఆ పశువుతో కాపురం చేయలేక, విడిపోయి నా కాళ్ళమీద నేను నిలబడి నా బిడ్డను పెంచుదామంటే ఇలాంటి చీడ పురుగులు నన్ను గుట్టుగా బ్రతకనివ్వడం లేదు. నన్నేం చేయమంటారో చెప్పండి?''

దీనంగా అడిగిన ఆమెవైపు సూటిగా చూడలేక తలొంచుకున్నాను నేను. ఆమె చెప్పిన ఒక్కో మాటా తూటాల్లా తగిలి నాలో మానవత్వం మేలుకుంది. ఆమె కార్చిన కన్నీరులో నా మైకం కొట్టుకుపోయి కనువిప్పు అయింది. నేను తొందరపడి ఆమెతో చెడుగా ప్రవర్తించి వుంటే నాపై ఆమెకున్న మంచి అభిప్రాయం కాస్తా ఎలా మారేదో మరి!

గట్టిగా శ్వాస పీల్చి స్థిరంగా అన్నాను-

''సుమిత్రగారు, మీరు నన్ను ఏమనుకున్నారో తెలీదుకానీ నేను మాత్రం మిమ్మల్ని ఒక మంచి స్నేహితురాలు అనుకున్నాను. నేనుండగా మీరెక్కడికీ వెళ్ళనవసరం లేదు. ఆ రాస్కెల్ వివరాలు చెప్పండి వాడి సంగతి నేను చూసుకుంటాను.''

ఆమె కళ్ళు తుడుచుకుంటూ నావైపు కృతజ్ఞతగా చూసింది.

ఇప్పుడు నేను ఆమెవైపు సూటిగా చూడగలుగుతున్నాను. ★



**అందమె ఆనందం**

ఎక్స్‌పోజింగ్ ఎక్స్‌పోర్టర్
ఎటు చూసినా అందమే
ఎన్నిసార్లయినా
సినిమా చూసే ప్రేక్షకుడికి
ఏది చూసినా ఆనందమే!
-గీతా శ్రీనివాస్